తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

గురువారం

18 సెప్టెంబర్ 2025

పేజీలు : 10

Follow :



## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి





**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, ప్రభుత్వ సలహాదారు క్రీడా వ్యవహారాలు ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు. స్వాతంత్ర్య సమర యోధులు, తెలంగాణ తల్లి, తెలంగాణ అమర వీరుల చిత్త పటానికి పూలమాలలు వేశారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవ హారాల సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా బాల భవన్,నాట్య మయూరి నృత్య శిక్షణ కేంద్రం, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథి చేతుల మీదుగా విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు ,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ,నర్సింగ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు,గద్వాల మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ దొడప్ప,ఆర్.డి.ఓ. అలివేలు, ఏ.ఓ. భూపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. లోపలి పేజీల్లో..

### జోగులాంబ సన్నిధిలో

## శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను జోగులాంబ సన్నిధిలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో దసరా శరన్నవరాత్రి - 2025 మహోత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా ఘనంగా నిర్వహించాలన్నారు. దైవ దర్శనానికి వచ్చే విఐపిల ప్రోటోకాల్ విషయంలో సమస్యలు రాకుండా పూర్తి జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు.

వేడుకలకు వచ్చే భక్తులకు తాగు నీటిని మిషన్ భగీరథ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాల న్నారు. ప్రసాద్ స్కీం భవనంలో నీటి కొరత తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో అలివేలు,దేవాలయ శాఖ ఈఓ దీప్తి,మిషన్ భగీరథ ఏంట్రా,గ్రిడ్ ఈఈలు శ్రీధర్ రెడ్డి,పరమేశ్వరి, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి,జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, వైద్య, ఫైర్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**తూప్రాన్ సెప్టెంబర్ 17( జనం సాక్షి):**

కూలీ ముసుగులో గంజాయ విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం నాడు మనోహరాబాద్ పరిశ్రమిక ప్రంతంలో అక్రమంగా గంజాయి విక్రయాలు చేస్తున్న వెక్తులపై నిఘా ఏర్పాటు చేయమని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆదేశాలు జారీ చేయగా వారి ఆదేశానుసారం ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ సిఐ వారి సిబ్బందితో కలసి మనోహరాబాద్ పరిశ్రమిక ప్రాంతంనందు నిఘా ఏర్పాటు చేసి అనుమానస్పద వ్యక్తుల ను విచారించగ కావేరి పైప్స్ కంపెనీ ప్రక్కన గల కోల్డ్ స్టోరేజ్ కంపెనీ సమీపంలో బీహార్ రాష్ట్రానికి చెందిన ముకేశ్ కుమార్ మండల్( 29) అనే వ్యక్తి కూలీపని ముసుగులో మనో హరాబాద్ చుట్టుప్రక్కల గ్రామాల యు వకులకు



గంజాయి విక్రయాలు చేస్తున్నాడు అని సమాచారం తెలుసుకున్న అధికారులు సిబ్బందితో కలసి అట్టి వ్యక్తి కావేరి పైపు కంపెనీ ప్రక్కన నివాసం ఉంటున్న గదిని తనిఖీ చేయగా అట్టి వ్యక్తి నల్లటి సంచి లో 1.350 కిలోల గంజాయి లభించిందని తెలిపారు. సీఐ గోపాల్ మాట్లాడుతూ అక్రమ్మగా మత్తుపదార్థాలు కల్గివున్నా విక్రయాలు చేసిన సేవించిన వారివివరాలు తమకు తెలిపాలని సూచించారు.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 17 జనంసాక్షి :** మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణలతో కలిసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి జ్యోతిప్రజ్వలనతో మెగా హెల్త్ క్యాంపు ప్రచురణతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి మాట్లా డుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భ ంగా దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు,గ్రామాల్లో నేటి నుంచి ఈ పథకం ప్రారంభమవుతుం దని, అక్టోబరు 2 వరకు ఆరోగ్య శిబిరాలను ఈ కార్యక్రమాలు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహి స్తారని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లాలో నిర్వహించే వైద్య శిబిరాల్లో మహిళలకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు నిబద్ధతతో పనిచేసే పేద ప్రజలకు సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని, మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ ఆరోగ్య సమస్యలను తెలుసుకొని తద్వారా చికిత్సను అందించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతకుముందు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మధ్యప్రదేశ్ ఇండోర్ నుండి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా ఆసుపత్రి సూపరి ంటెంట్ డాక్టర్ ఉషారాణి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి

**మక్తల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని మక్తల్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర పాడి పశుసంవర్ధక, డెయిరీ, క్రీడా యువజన ,మత్స శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు.

## యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్






**వెల్దండ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ యువత ఒకరిపై ఆధారపడకుండా స్వయంకృషితో ఎదిగినప్పుడే దేశం అభివృద్ధిలో పయనిస్తుందని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు రాలేదని నిరాశ చెందకుండా తమలో ఉన్న ప్రతిభను వెలికి తీసి స్వయంకృషితో ఎదగాలని అన్నారు వెల్దండ మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ వినయ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ వి కారు వాషింగ్ సెంటర్‌ను సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య ఎండి రషీద్ రేవెల్లి రాజు మంగళగిరి శ్రీను భరత్ గౌడ్ మట్ట శ్రీనివాస్ గౌడ్ కానుగుల శ్రీకాంత్ గంగ పోగు ఆంజనేయులు మట్ట మల్లేష్ గౌడ్ శేఖర్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలు సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి : సిడిపిఓ అక్ష్యదీప్తి

**మల్దకల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
మల్దకల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పోషణ భీ పదాయ్ భీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారము మండల పరిధిలోని పెద్దపల్లి రైతు వేదికలోపోషణ మాసం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓఅక్ష్య దీప్తి మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పోషణతో పాటు చదువు అవసరమని, బాలింతలు, గర్భవతులు,కిశోర బాలికలు సమతుల్య ఆహారం తీసుకోవాలని అన్నారు. వ్యాధి నిరోధక టీకాల గురించి డాక్టర్ నవీన్ కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వాసంతి, సుధారాణి, తెల్లమ్మ,డిఇఓ మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంను పురస్కరించుకొని బుధవారము జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి, జిల్లా ప్రజలందరికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలోనే కొనసాగిందని, అనంతరం కేంద్ర హోమ్ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో విజయవంతమైన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ రేడియో ప్రసంగంలో హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయినట్లు ప్రకటించారని గుర్తు చేశారు.అందుకే ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజా పాలన యొక్క ప్రాముఖ్యత, పారదర్శక పరిపాలన ద్వారా ప్రజలకు అందే లాభాలను వివరించారు. అలాగే ప్రజల భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించారు. డి.ఎస్పీ వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్ రావు,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సీఐలు శ్రీను, రవి బాబు,టాటా బాబు, ఆర్.ఐ లు వెంకటేష్, హరీఫ్,జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు,ఎస్బి,డీసీ అర్బీ,ఐటీ, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## బాధితురాలికి ద్యాప నిఖిల్ రెడ్డి పరామర్శ

**ఊర్కొండ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన కప్పెర సహదేవ్ భార్య కప్పేరా యాదమ్మ పాము కాటుకు గురై కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలని ఉరుకొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ సమి,అయూబ్ పాషా, వహిదోద్దీన్, మనోహర్ రెడ్డి, డిఎన్ఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 అభ్యర్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకుని హైకోర్టు తీర్పును అమలు చేయాలి

**కొమురవెల్లి సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 పరీక్షల అవకతవకలపై ఇప్పటివరకు స్పందించకపోవడం దారుణమని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గ్రూప్ 1 పరీక్షల్లో హైకోర్టు ఇచ్చిన తీర్పునకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. జాబ్ క్యాలెండర్ తక్షణం ప్రకటించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే జీవో నెంబరు 29 ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్య వైఖరి వహించిన టిజిపిఎస్సీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా పరీక్షలు



నిర్వహించి నిరుద్యోగ యువతకు అన్యాయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ 1 అభ్యర్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పి హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు





**వెల్దండ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతంలో విశ్వం దైవిక శిల్పి, వాస్తు శిల్పి, దేవతల యొక్క శిల్పిగా అద్భుతమైన రాజభవనాలు దివ్య ఆయుధాలు ఇతర నిర్మాణాల సృష్టికర్తగా పరిగణిస్తారని తెలియజేశారు. విశ్వకర్మ పూజ అనేది దైవిక శిల్పికి అంకితం చేయబడిన పండుగ అంతేకాకుండా చేతివృత్తుల వారు వాస్తు శిల్పులు ఇతర కళాకారులు జరుపుకునే పండుగగా పరిగణిస్తారని వారు తెలియజేశారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా వెల్దండలోని శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మం దేవాల యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్,పురుషోత్తం చారి,కొయ్యల పుల్లయ్య ,అన్నదానం కృష్ణా చారి,పాండు చారి,శ్రీశైలం చారి, జంగాచారి, వేణు మాధవాచారి, జగనాచారి,గోపాలా చారి, రేవల్లి రాజు,మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
మక్తల్ పట్టణంలో విశ్వకర్మ జయంతి వేడు కలు మక్తల్, ఉట్కూరు మండలాల విశ్వ బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక నల్లజానమ్మ దేవా లయం నుండి ఆలయం నుంచి భువనేశ్వర్ ఆలయం వరకు భజనలు కీర్తనల నడుమ ర్యాలీ తీశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అన్నదానం చేపట్టారు. మక్తల్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఆధ్వర్యంలో మాద్వార్ శ్రీను, ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి రాజు, రవి ట్రేడర్స్, సత్య నారాయణ చారి, విశ్వనాథ్, సాయి జ్యోతి వెంకటయ్య, విష్ణు మూర్తి, పూజా సామాన్ల దాత సివి ఆంజనేయులు, బాలు, అన్నప్రసాద దాత రాఘవేంద్ర చారి, టెంట్ హౌస్ దాత కల్పన క్రిష్ణ చారి, కర పత్రాల దాత నాగరాజు చారి, గోపాల్ చారి, సూర్య ప్రకాష్, బుడ్డప్ప పాల్గొన్నారు.



# ఉన్నత చదువుల కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటాం





### - ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ స్టూడెంట్ మెరిట్ స్కాలర్షిప్ ప్రోగ్రాం చైర్మన్ జూలూరు రమేష్ బాబు

**కల్వకుర్తి సెప్టెంబర్ 17(జనం సాక్షి)**

కల్వకుర్తి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ వినూత్న పద్ధతిలో ముందుకు సాగుతున్నారు. మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పంతో పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో 98 శాతం మార్కులు సాధించిన 120 మంది విద్యార్థులకు విద్యాసంకల్ప ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, స్టూడెంట్ మెరిట్ స్కాలర్ షిప్ ప్రోగ్రాం చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను క్లబ్ ఇంటర్ నేషనల్ సహకారం తో పంపిణీ చేశారు. దాదాపు 12 లక్షల రూపాయల చెక్కులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యను మించిన శక్తి లేదన్నారు. చదువు ఉంటే ఎక్కడైనా జీవించడంతోపాటు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని రమేష్ బాబు ఉన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు తమ సంస్థ సహాయ సహకారాలు అందిస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ఎక్స్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దా సూర్య ప్రకాష్ రావు, కార్యదర్శి గార్ల పాటి శ్రీను, సుజాత రమేష్, మాజీ యాదా నాగేశ్వర్, నులి వెంకట రమణ మూర్తి వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ తెలుగు శాఖ అధ్యక్షుడు ఆచార్య ఎస్వీ రామారావు కన్నుమూత

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**



హైదరాబాద్‌లోని ఓమ్మి ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించారు. వయస్సు 84 ఉత్తమ సాహిత్యదార్శనికుడు ఆచార్య ఎస్వీ రామారావు ఎం.ఫిల్, పి.హెచ్.డి. పరిశోధనా పర్యవేక్షకుడిగా కూడా మంచిపేరు సంపాదించుకున్నాడు. ఇతని పర్యవేక్షణలో 19 పి.హెచ్.డి పరిశోధనలు, 15 ఎం.ఫిల్ పరిశోధనలు జరిగాయి. సూగూరు వెంకట రామారావు జననం1941, జూన్ 6మహబూబ్ నగర్ జిల్లా, శ్రీరంగా పూర్ గ్రామం వృత్తి అధ్యాపకుడు ప్రసిద్ధివిమర్శకుడు, రచయితభార్య స్వయంప్రభతండ్రి సూగూరువాసుదేవరావు తల్లి రామచూడమ్మ 1941, జూన్5వ తేదీ విష్ణునామసంవత్సరంజ్యేష్ఠశుద్ధదశమినాడు రామచూడమ్మ, వాసుదేవరావు దంపతులకు వనపర్తి జిల్లా, శ్రీరంగాపూర్ గ్రామంలో సూగూరు వెంకటరమారావు జన్మించాడు. ఇతని విద్యాభ్యాసం శ్రీరంగాపురం ప్రాథమిక పాఠశాల, వనపర్తి ఉన్నత పాఠశాలలో నడిచింది. హైదరాబాదు 1958 జూన్ లోనిజాం కాలేజీలో పి.యు.సి, బి.ఏ. చదివాడు. ఉస్మానియావిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో ఎం.ఏ.ఛేశాడు. డా.సి.నారాయణరెడ్డి పర్యవేక్షణలో తెలుగులో సాహిత్యవిమర్శ – అవతరణ వికాసాలు అనే విషయంపై పరిశోధన చేసి 1973లో పి.హెచ్.డి. సాధించాడు. అదే యేడు భారతీయ విద్యాభవన్ నుంచి జర్నలిజంలో డిప్లొమా సంపాదించాడు. అదే యేడు 1973లో పిహెచ్.డిడిగ్రీరావటంజరిగింది. 1966లో లెక్చరర్‌గా ఉద్యోగంప్రారంభించి1 976లోరీడర్‌గా,1987లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందాడు. తెలుగుశాఖ అధ్యక్షుడిగా, బోర్డ్ ఆఫ్ స్టడీస్ డైరెక్టర్‌గా,ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్‌గా వివిధ పదవులు నిర్వహించాడు. కేంద్రీయ విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వ విద్యాలయం, బెనారస్ యూనివర్శిటీ, బెంగళూరు యూనివర్శిటీలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశాడు. సాహితీలోకానికి ఇతను ఆచార్య ఎస్వీ రామారావుగా పరిచితుడు. వివిధ సదస్సులలో పాల్గొని పత్రసమర్పణ గావించాడు. పాఠ్యగ్రంథాల (1వ తరగతి నుండి ఎం.ఏ.వరకు) రచన, సంపా దకత్వం మొదలైనవి చేశాడు. పలు సాహిత్య సాంస్కృతిక సంస్థల నిర్వహణలో పాలుపంచుకున్నాడు. 2001 ఏప్రిల్‌లో పదవీవిరమణ చేశాడు. అతని మృతికి శ్రీరంగాపూర్ బస్సులు సంతాపం తెలియజేశారు.



# అరుదైన శస్త్ర చికిత్స

### - యాదమ్మ రోగిని డిశ్చార్జ్ చేసిన గైనకాలజీ వైద్యులు

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంకు కూతవేటు దూరంలో ఉన్న తాడూరు మండలం చర్ల తిరుమలాపూర్ గ్రామానికి చెందిన యాదమ్మ 36 సంవత్సరాల గర్భిణి స్పృహ తప్పి అపస్మారక స్థితిలో నాగర్ కర్నూల్ లోనీ పలు ప్రైవేట్ ఆసుపత్రులకు తిరిగి తిరిగి ఏ ఆసుపత్రిలో చేర్చుకోకపోవడంతో నాగర్ ర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి 11 గంటల సమయంలో చేరింది. పల్స్ మరియు బిపి పూర్తిగా పడిపోయిన స్థితిలో ప్రభుత్వ సాధారణ ఆసుపత్రికి క్యాజువాలిటీకి యాదమ్మను కుటుంబ సభ్యులు ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ స్త్రీ వైద్య నిపుణులు విధులలో గైనకాలజిస్టులు పరీక్షించి,అది హేటరోటోపిక్ ప్రెగ్నెన్సీ గర్భధారణగా ప్రత్యేక పరీక్షలు స్కానింగ్ చేసి నిర్ధారించారు. పిండం గర్భసంచి పక్కన ఉన్న ట్యూబ్‌లో పెరగడం,అది పగిలిపోయి అధిక రక్త స్రవం జరిగింది అని కనుక్కోవటం జరిగింది. ఈ ఎటరోటోపిక్ ప్రెగ్నెన్సీ చాలా అరుదు,ఇది 70 వేల నుండి లక్ష గర్భవతులలో ఒకరికి సంభవించే అవకాశం. ఉంటుందనీ తెలిపారు. వెంటనే రోగికి రక్తంలోని 4 ఎర్ర రక్తకణాలు,3 తెల్ల రక్తకణాలు ప్యాకెడ్ సేల్స్ నాగర్ కర్నూల్ లోని బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా ఎక్కించి, అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు లోపు ప్రత్యేక వైద్య నిపుణుల బృందం అనస్తియ బృందం సంయుక్తంగా ఆపరేశనుచేసి ఆమె ప్రాణలు కాపాడటం జరిగింది. మత్తు డాక్టర్లు సహకారంల్నో ఆపరేషన్ సమయంలో సాధారణ అనిస్తీసియా ఇచ్చి చికిత్స చేయుటుం జరిగింది. రెండు రోజుల తర్వాత గర్భసంచి లో ఉన్న పిండం కూడ గుండె చప్పుడు లేకపోవడం తో మ్యానువల్ వాక్యూమ్ ఆస్పిరేషన్ ద్వారచికిత్స చేయటం జరిగింది. గత ఆరో తారీకు నుండి ఈరోజు వరకు యాదమ్మ ప్రత్యేక గైనకాలజీ భాగంలో కోల్కొని ఆరోగ్యంగ ఆసుపత్రి నుండి దిశ్చార్జి కాపటం జరిగింది. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండ్ డాక్టర్ టి ఉషారాణి గైనకాలజీ వైద్యులను, మత్తు వైద్యులను, పాల్గొన్న నర్సింగ్ ఆఫీసర్ల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. డిశ్చార్జ్ చేసిన రోగిని ప్రత్యేకంగా పలకరించి ఇంటికి అంబులెన్స్ లో పంపారు ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి ఉషారాణి డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ శేఖర్, స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ వి.నీలిమ ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ, డాక్టర్ సౌమ్య స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ శిరీష, అనస్తియ బృందం ప్రొఫెసర్ డాక్టర్ ధీరజ్, డాక్టర్ గౌతం ,డాక్టర్ సురేష్,డాక్టర్ ఉదయ్ నర్సింగ్ ఆఫీసర్స్ జరీనా,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మానవతా ధర్మం-ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరంను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషా రాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.రవి కుమార్ నాయక్ మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డా. వెంకట్ దాస్, ఎన్.హెచ్.ఎమ్. డీపీఓ రేనయ్య, డిప్యూటీ డెమో గోపాల చారి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షణాధికారులు డా. ప్రశాంత్, డా. శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, శ్రీనివాసులు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

# సిఎంఆర్ చెక్కుల పంపిణీ



**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17(జనం సాక్షి)**

డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్ సింగల్ విండ్ డైరెక్టర్ శ్రీనివాసులు మండల మాజీ వార్డ్ మెంబర్ మద్దిలేటి, శ్రీరంగాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్ మండల ఎస్టి సెల్ నాయకులు రఘు జానంపేట ఇమ్రాన్ బాలరాజు శీను శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీరంగాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల సంక్షేమానికి పెద్దపీట..

### - రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్..

**జడ్చర్ల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** ముదిరాజుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు జడ్చర్ల మీదుగా వెళ్తున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్ ముదిరాజ్ లను జడ్చర్లలో మన ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల నర్సింలు, తాలూకా అధ్యక్షులు గుండెమోని శేఖర్, టౌన్ అధ్యక్షులు కొల్లి శాంతయ్య లు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ముదిరాజుల అభివృద్ధికి కృషి చేస్తున్నారని, సీఎం సహకారంతో ముదిరాజుల అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పొలమోని రవి, పద్మ కృష్ణ, గొడుగు శివ కుమార్, విజయ్, గడ్డి శేఖర్, కావలి మురళి, గొడుగు సత్యం, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

## రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు




**మహబూబ్ నగర్ సెప్టెంబర్17(జనం సాక్షి):** సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం మ హబూబ్ నగర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక, సాం స్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దే శించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస రెడ్డి, జె. అనిరుధ్ రెడ్డి, జి.మధు సూదన్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అనితా మధు సూదన్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధి కారులకు, శాంతి భద్రతల నిర్వహణకు అహర్నిశలు కృషిచేస్తున్న పోలీసు యంత్రాం గానికి, వైద్యులకు, పారిశు ధ్య కార్మికులకు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. జిల్లాను అభివృద్ధి పథంలో నిలపటానికి మీ అందరి సహకారాన్ని కోరుతున్నాను అన్నారు.

**బతుకమ్మ సంబరాలు**

రాష్ట్ర సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ప్రకృతి పండుగ ఈ నెల 21 నుండి గ్రామ గ్రామాన ప్రతి వాడలో ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి అన్నారు. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింప జేశాయి. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను మంత్రి జూపల్లి కృష్ణా రావు,శాసన సభ్యులు,కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

**జాతీయ పతాకావిష్కరణ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవల ప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన జిల్లా ప్రగతి నివేది కను వివరిస్తూ ప్రజలనుద్దేశిం చి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవు తున్న కార్యక్రమాలు, సాధిం చిన ప్రగతిని వివరించారు. జిల్లా కలెక్టర్ సి క్త పట్నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి, ఎస్పీ యోగేష్ గౌతమ్, జిల్లా అద నపు కలెక్టర్లు సంచిత్‌గాంగ్వర్, శ్రీను, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ కుమార్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్,అన్ని శాఖలకు చెందిన అధికారు లు, సిబ్బంది, ప్రజలు, విద్యా ర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు**



**కృష్ణ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** కృష్ణ మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఎంపీడీఓ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. వెంకట్ రెడ్డి పాటిల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , సంతోష్ పాటిల్, వివిధ పార్టీల నాయకులు, సోలాపూర్ నగేష్ , పంచాయతీ కార్యద ర్శులు, ఆఫీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

**ఖిల్లాలో ఘనంగా తెలంగాణ విమోచానా దినోత్సవం**



**ఖిల్లా ఘనపురం 17, సెప్టంబర్ (జనం సాక్షి) :** మండల కేంద్రంలో స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రవి తేజ ధ్వర్యంలో సెప్టంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం, జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. సింగల్ విండో వైస్ చెర్మన్ క్యామ రాజు, ఆగారం ప్రకాష్, గంజాయి రమేష్, బుచ్చి బాబు గౌడ్, విక్రమ్,రాజు, రాఘువేందర్, పవన్,ప్రసాద్ ,పోల్చుటి శ్రీనజ్ ,ప్రతాప్,దీర్ఘయువు, తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్17 (జనం సాక్షి):** నారాయణపేటలో బుధవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. సందర్భంగా నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ సాగర్ బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించారు. తాజా మాజీ ప్రజా ప్రతి నిధులు, సీనియర్ నాయకులు, పట్టణ, మండల, గ్రామ కమిటీ సభ్యులు, షోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



**ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం**



**మల్దకల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మల్దకల్ మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న,ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,మండల పంచాయతీ అధికారి టి రాజశేఖర్,పర్యవేక్షకులు పెద్ద నరసన్న,సీనియర్ అసిస్టెంట్ డి సూర్య ప్రకాష్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ తిరుపతిరెడ్డి,నాలుగవ తరగతి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**రాజాపూర్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయా ల్లో, మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. బీజేపీ కార్యాలయంలో విమోచన దినంగా అని జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.

**ప్రజాపాలన తీసికొచ్చిన కాంగ్రెస్**
**- డీసీసి అధ్యక్షులు జి.మధుసుధన్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కెసిఆర్ పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 సందర్భంగా బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మార్కెట్ యార్డులో ప్రజా పాలన దినోత్సవం**



**మానవపాడు, సెప్టెంబరు 17 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రజలు కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను అల్లంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో చైర్మన్ బింగు దొడ్డి దొడ్డప్ప, చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ వైస్ చైర్మన్ మచ్చర్ల కుమార్, మార్కెట్ కార్యదర్శి యల్లస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉప్పర్ పల్లి గ్రామంలో**



**మక్తల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉప్పర్ పల్లి గ్రామంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. పంచాయతీ కార్యదర్శి సాయినాథ్, ఉపాధ్యాయులు పావని,జగదీష్, గ్రామ మాజీ సర్పంచ్ అంజప్ప, రవితేజ, తాయప్ప, ఈదెప్ప, శ్యాం, సాయిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణ మండలంలో..**




**కృష్ణ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** కృష్ణ మండల ముడుమాల్ గ్రామ, పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ జాతీయ పతాకావిష్కరణ**



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** ప్రాథమిక పాఠశాల గజగట్లపల్లి నందు జాతీయ పతాకావిష్కరణ వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు గాలయ్య, ఉపాధ్యాయులు రమేష్, కవిత, గ్రామ సెక్రటరీ సంతోష్, రాణి, అంగన్వాడీ ఆయాలు, పెంటమ్మ, లక్ష్మి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**అట్టహసంగా ప్రజాపాలన దినోత్సవం**

**పాపన్నపేట,సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** పాపన్నపేట మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు జరిగాయి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికా రులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద డీఎల్పీఓ సురేశ్ బాబు,వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏఓ నాగమాధురి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నర్సింలు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీఓ విష్ణువర్ధన్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బైరాన్ పల్లి అమరుల కుటుంబాలకు ప్రభుత్వం అండ

**– బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 17 :** అమరులైన వీరుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలంగాణ బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన, ప్రజా పాలన దినం సందర్భంగా ఆ నాటి నైజం రజాకార్లతో విరోచిత పోరాటం చేసి అమరులైన వీరబైరాన్ పల్లి అమరవీరులను స్మరించుకుంటు వారికి ఘనంగా నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ.. రజాకార్ల ఆగడాలను అడ్డుకున్నందుకు అర్ధరాత్రి నెత్తురు పారిన నేల, రాచరిక మూకల అరాచకానికి సజీవ సాక్ష్యం వీర బైరాన్ పల్లి వీరులను కన్న వీరభూమి, అలాంటి నేలపై వీరుల త్యాగాలను స్మరించుకోవడం మనం వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అమరులైన వీరుల కుటుంబాలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న చారి, మాజీ ఎమ్మెల్సీ రాజ లింగం, మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, జనగాం నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ధూళి మిట్ట మండల అధ్యక్షులు కోల సాయిలు గౌడ్, చేర్యాల మండల అధ్యక్షులు కొమ్ము రవి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశ్,మద్దూరు మండల అధ్యక్షులు మేక మల్లేశం,మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్, అందే నాని బాబు, కొమ్ము నర్సింగ రావు, జిల్లా, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**– ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17(జనం సాక్షి):** పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పోలీస్ లైన్ సిబ్బందికి సూచించారు. మహబూబ్ నగర్ నగరంలోని పోలీస్ లైన్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రాంగణంలో శిధిలావస్థలో ఉన్న పోలీసు క్వార్టర్స్ వద్ద నిత్యం పందుల బెడద తో పాటు, అక్కడ విష సర్పాలు కూడా వస్తున్నాయని ఎమ్మెల్యే గారి దృష్టికి పాఠశాల సిబ్బంది తీసుకురాగా వెంటనే అయన స్పందించి, పై అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్ అలి, కృష్ణ ముదిరాజ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, రాషెద్ ఖాన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాజిద్ హుసేన్ తదితరులు ఉన్నారు.

# 7వ రోజుకు చేరిన మహేంద్ర షో రూమ్ ముందు నిరసన



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17(జనం సాక్షి) :** జోగులాంబ జిల్లా గద్వాల కేంద్రంలోని మహేంద్ర షోరూం ముందు నిరసన కార్యక్రమంలో ఏడవ రోజుకు చేరుకుంది. బుధవారము గద్వాల మహే oద్ర షోరూం ముందు నిరసనలో హెూలీయ దాసరి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అత్తరు వెంకటేష్ మాట్లాడుతూ మహేంద్ర షో రూమ్ వారు దాసరి బీచుపెల్లికు గతంలో మహేంద్ర షోరూం బండి ఇచ్చారని, దానిలో లోపాలు ఉన్నాయని, ఎన్నోసార్లు షోరూమ్ చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడు లేదని, అయితే లోపం ఉన్న మహేంద్ర మ్యాక్స్ బండి సైడ్ కు గుంజి యాక్సిడెంట్ కావడంతో బీచుపల్లి కి చేతికున్న వేళ్ళు విరిగిపోయాయని, మోచేతి దగ్గర జెయింట్ కట్ అయిందని వెంటనే మహేంద్ర షో రూమ్ వాళ్లు మహేంద్ర మ్యాక్సీ బండి తో పాటు అతనికి అంగవైకల్యము జరిగినందుకు పెద్ద ఎత్తున నష్టపరిహారము ఇవ్వాలని ఆయన అన్నారు. లేకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీచుపల్లి కుటుంబ సభ్యులతో పాటు గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి ,జిల్లా గౌరవ సలహాదారులు అత్తరు వీరన్న, గద్వాల టౌన్ అధ్యక్షులు బొల్లు రాజశేఖర్, ఉపాధ్యక్షులు రాములు, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి కొండలు, ఐజ మండలం అధ్యక్షులు మద్ది బీసన్న, ప్రధాన కార్యదర్శి ఉప్పు జమ్మన్న, ఉప్పు ఆంజనేయులు, లక్ష్మన్న తోపాటు ఉమ్మడి పాలమూరు జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు సుభాన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కోశాధికారి శంకర ప్రభాకర్, అవాస్ కమిటీ జిల్లా జిల్లా కార్యదర్శి రహమతుల్లా, తదితరులు వారికి సంఘీభావం వ్యక్తం చేశారు.



# లంబాడీలపై జరుగుతున్న కుట్రలను సహించేది లేదు

**- లంబాడి అఖిలపక్షం నాయకుల డిమాండ్**

**జడ్చర్ల, సెప్టెంబర్ 17 (జనంసాక్షి):** గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని లంబాడీలపై జరుగుతున్న కుట్రలను సహించేది లేదని జడ్చర్ల లంబాడి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు సోయం బాబూ రావు, ఎమ్మెల్యే తెల్ల వెంకట రావు లు గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ బుధవారం జడ్చర్ల లంబాడి అఖిలపక్షం నాయకులు జడ్చర్ల తాహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిరసన తెలిపి ఉప తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ ఎంపీపీ లక్ష్మీ శంకర్ నాయక్, జీవీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గోపాల్ నాయక్, బిఆర్ఎస్ ఎస్టి సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ పాండు నాయక్, నారాయణ, శ్రీకాంత్ నాయక్, శంకర్, మెగావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ,బర్త్ సర్టిఫికెట్స్ వేరువేరుగా ఇవ్వాలి

**-ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్**



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** ప్రైవేట్ హాస్పటల్లో డెలివరు, బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు జమ్మిచెడు కార్తీక్ అన్నారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని డీఎంహెచ్వో ఆఫీసులో జిల్లా వైద్య అధికారి డాక్టర్ సిద్దప్పకు వినతి పత్రం సమర్పించారు.ప్రభుత్వం బిఓసి భవన నిర్మాణ లేబర్ కార్డు ఉన్నవారికి సంక్షేమ నిధి సందర్భంగా 30 వేల రూపాయలు వస్తాయనీ,ప్రైవేట్ హాస్పిటల్స్ కార్మికులకు డెలివరీ, బర్త్ రిపోర్టు రెండు కలిపి ఇస్తున్నారనీ, అందువల్ల కార్మికులకు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందనీ, ప్రైవేట్ హాస్పిటల్స్ యజమాన్యం వారితో మాట్లాడి విడివిడిగా డెలివరీ డిశ్చార్జి ఇప్పించగలరనీ, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఏవిధంగా ఇస్తున్నారో ఆ విధంగా ఇవ్వాలని జం చెడు కార్తీక్ అన్నారు. ఐఎఫ్టియు జిల్లా నాయకులు గంజిపేట కోళ్ల ఆంజనేయులు, బీరెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోజువారి కార్యక్రమాలపై అవగాహన

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17(జనం సాక్షి)**

ఇంటి వద్ద మహిళలు రోజు చేసే కార్యక్రమాలపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సదాశివ పేట మండల సమైక్య కార్యాలయంలో మండల మహిళా సమ్మైక్య అధ్యక్షురాలు స్వప్న అధ్యక్షతన ఏపిఎం డాక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. సమావే శంలో సెర్ప్ కార్యక్రమాలతో పాటు మహిళలు రోజు కార్యకలాపాలలో భద్రత గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. మంచి ఆరోగ్యం ఇంటి వద్ద మహిళలు రోజు చేసే పను లలో అకస్మాత్తుగా జరిగే సంఘటనలలో ఎలాం టి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. కార్యక్ర మంలో బిహెచ్ఈఎల్ రిటైర్డ్ సేఫ్టీ అధికారి ఖాదర్ మోహియొద్దీన్, 40 మంది గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు శేఖర్, లల్ సింగ్, ప్రభు కుమార్, నర్సింలు, అనిత లు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 17( జనం సాక్షి)**



అప్పులకు కుప్పలై బాకీ ఎలా తీర్చాలని ఓరైతు ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన కామారం గిరిజన పెద్ద తండాలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబీకుల స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. కామారం గిరిజన పంచా యతీ తండాకు చెందిన దేవసత్ రవి (45) తన ఇంటి నిర్మాణానికి బ్యాంకులో అప్పు తెచ్చుకొని ఇంటి నిర్మాణం పిల్లర్ల వరకు నిర్మించి వదిలిపెట్టాడు. కాగా మాసాయిపేట బ్యాంకులో ఇంటి అవసరాలు, వ్యవసాయానికి పెట్టుబడుల కోసం లోన్ తెచ్చారు. మొత్తం రూ.8 లక్షలు అప్పు అయినట్లు కుటుంబీకులు గ్రామస్తులు తెలిపారు. అప్పులు ఎలా తీర్చాలని బాధపడుతూ ఉండేవారని తెలిపారు.మృతునికి భార్య కవిత, కుమారులు వెంకటి (19), వినోద్ (15) ఇరువురు కుమారులు ఉన్నారు. భార్య కవిత ఫిర్యాదు మేరకు ఎస్సై నారా యణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పంచనామ నిర్వహించి పోస్టు మార్టం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**తూప్రాన్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**



మెదక్ జిల్లా స్థాయిలో జరిగినటువంటి కబడ్డీ ఎంపికలో జెఎంజె విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కే అనిత సిస్టర్ తెలిపారు బాలికల రాష్ట్ర కోచ్‌గా స్కూల్ పిఈటి మహేష్ వ్యవహరిస్తున్నట్లుగా సెక్రెటరీ రమేష్ తెలిపారు విద్యార్థినుల ఎంపికపై స్కూలు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## నాణ్యమైన విద్యను అందించడమే మా లక్ష్యం

**-విద్యార్థులతో చదివిస్తున్న ఎంఈఓ శివప్రసాద్**



**మానవపాడు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** జోగులంబ గద్వాల జిల్లా, మానవ-పాడు మండల పరిధిలోని చంద్రశేఖర్ నగర్ గ్రామంలో ఉన్న ప్రాథమిక స్కూల్ ను విజిట్ చేయడం జరిగిందని మండల విద్యాధికారి శివప్రసాద్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదో తరగతి, నాలుగో తరగతి విద్యార్థిని విద్యార్థులు తెలుగు చక్కగా చదవడం రాయడం జరిగిందని, డ్రాయింగ్ బోర్డుపై స్టూడెంట్స్ వేసిన బొమ్మలు మంచిగా వేశారని విద్యార్థులను అభినందించడం జరిగిందని తెలిపారు.

## కంటి సంరక్షణ కోసం విన్ విజన్‌తో గీతం అవగాహన

**పటాన్చెరు సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

గీతం కమ్యూనిటీకి నాణ్యమైన కంటి సంరక్షణ ప్రయోజనాలను అందించడానికి హైదరాబాదులోని విన్ విజన్ ఐ హాస్పిటల్ తో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా, గీతం, హైదరాబాదు ఉద్యోగులకు ఉచిత కంటి పరీక్షలు, గ్లాకోమా, కంటి శుక్లం, రెటీనా స్క్రీనింగ్ లతో సహా వార్షిక సమగ్ర కంటి పరీక్షలు విన్ విజన్ వైద్యుల బృందం చేపట్టనుంది. శస్త్రచికిత్సలు, ఇతరత్రా చికిత్సలు, కళ్లద్దాలు, మందులను ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు వాస్తవ రుసుములో ప్రత్యేక తగ్గింపు ఇవ్వనున్నారు. గీతం ఆతిథ్య విభాగం, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, మానవ వనరుల విభాగం ప్రతినిధి, అకడిమక్స్ విభాగం అధికారులతో కలిసి ఈ ఒప్పంద పత్రాలను అందుకున్నారు. విన్ విజన్ తరఫున ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కిన్నెర నిమ్మగడ్డ ప్రాతినిధ్యం వహించారు.




## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**రాయికోడ్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రేశ్వర కళ్యాణ మండపం లో మండల వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో, రాయికోడ్ మండల ంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల లోని ఉత్తమ ఉపాధ్యాయులకు, ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపల్స్ మెమొంటో, శాలు వాతో బుధవారం సన్మాని ంఛారు. మండల విద్యా ధికారి మానయ్యా, కర్చల్ జి ల్లా పరిషత్ స్కూల్ ప్రిన్సిపల్ నర్సింలు, నాగేష్, సంగీత, శాంతయ్య, నర్సింలు, శ్రావణి, అనసూయదేవి, వెంకటేశం, అఖిలేష్, శ్రీనివాస్, ప్రవీణ, తులసి, సౌజన్య, మల్లేశం, మంజుల రాణి, దీపిక, దత్తు రాణి, కృష్ణా వంశీ, కవనం పాండు, పట్లోల్ల విట్టల్, మనిల్, వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం గ్రేటర్ హైదరాబాద్ వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల శివ చరణ్, మరియు మధుసూదన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ రాకేష్, మహేశ్ రాష్ట్ర యువజన కోశాధికారి, ధనంజయ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, మల్లికార్జున్ పాటిల్ ప్రధాన కార్యదర్శి, గోవు రాజు కోశాధికారి, కోట గుండప్ప రాష్ట్ర లింగాయత్ సలహాదారు, పోలీస్ సంగప్ప సదాశివపేట లింగాయత్ సమాజం అధ్యక్షులు, సంగమేశ్వర్ పాటిల్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు ఝూరసంగం, రాయికోడ్ మండలం లింగ బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు సింగీతం శంకరయ్య స్వామి, అధ్యక్షులు పవన్ కుమార్, ఉపాధ్యక్షులు హస్నాబాద్ జగన్ పటేల్, కాశి అనిల్ కుమార్, యువత ప్రధాన కార్యదర్శి, ఎం టూరి వీరన్న, కార్యదర్శి, పీపాడ్ పల్లి అనిల్ కుమార్, ధర్మ ప్రచార అధ్యక్షులు కాశి విట్టల్ పటే



ల్, హస్నాబాద్ మానయ్య, పాల్గొన్నారు.

**సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకులు**

**కొండాపూర్ ఎంపీడీవో కే. వేణుగోపాల్**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

సమాజ నిర్మాణంలో గురువులే మార్గదర్శకుల ని కొండాపూర్ ఎంపీడీవో కే. వేణుగోపాల్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన కొండాపూర్ రైతు వేదికలో మండల విద్యాధికారి దశరథ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కొండాపూర్ ఎంపీడీవో కె. వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సమాజంలో మార్పు తేవడంలో, సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని అన్నారు. అనంతరం మండలంలో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కొండాపూర్ తాహాసిల్దార్ బి అశోక్, మండల విద్యాధికారి దశరథ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గట్టు మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు

**గట్టు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండల కేంద్రంలోని గతమూడు రోజుల నుంచి పోషన్ బి, పాదాయ్ బి,పైశిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు బుధవారం రోజు చివరి రోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పోషణ మహెూత్సవాలు జరుపుకోవాలని మరియు స్వస్త్ నారి, స్వస్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని గట్టు మండల ప్రాజెక్టు ఏసిడిపిఓ ఆకాశ దీప్తి, డిహెచ్ఈ డబ్ల్యు సరోజ, సూపర్వైజర్స్, అంగన్వాడి టీచర్స్ తో కలిసి ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా ఈ మాసం అంత ప్రతి గ్రామంలో ప్రతి అంగన్వాడి సెంటర్లో గ్రామంలో అందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు.





## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభిమాన్ కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల నడిగడ్డ,సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభిమాన్ కేంద్రము ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభిమాన్ కేంద్రము ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కి జిల్లా వైద్యాధికారి,డాక్టర్స్ శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు,జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీ విజయ్,మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మిత్ర సేవలు సద్వినియోగం చేసుకోండి

**– టిజిబి బ్యాంకు మేనేజర్ తిరుపతి**

**ఉర్కొండ సెప్టెంబర్ 17, (జనం సాక్షి)**

మండలంలోని జకినాలపల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఉరుకొండ పెట్ శాఖ వారి అనుసంధాన బ్యాంకు మిత్ర పాయింట్ ప్రారంభించారు. కార్యక్రమానికిబ్రాంచ్ మేనేజర్ తిరుపతి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులందరూ లావాదేవీల కోసం ఊరుకొండ పేట బ్రాంచ్‌కి రావడం వల్ల ఒకరోజు పని మానేసుకొని ప్రయాణించకుండా రాకపోకలు ఇబ్బంది అవుతున్న నేపథ్యంలో జకీనాలపల్లి గ్రామంలో ఈ బ్యాంకు మిత్ర సేవలో తీసుకురావడం జరిగిందని, ఖాతాదారులు ఇప్పుడు బ్యాంకు సేవలు మన గ్రామంలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫీల్డ్ ఆఫీసరు సృజన్ ఛానల్ ,మేనేజర్ శ్రీకాంత్, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు



బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం

**ఉర్కొండ సెప్టెంబర్ 17, (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. ప్రధాన మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పండ్లను పంపిణీ చేశారు. బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మారెడ్డి, బిజెపి మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయులు ,కిసాన్ మోర్చా అధ్యక్షులు వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు పరశురాం, బ్రహ్మచారి , మండల ఉపాధ్యక్షులు రేపని శ్రీను, కొమ్ము శీను, సందీప్ కుమార్ ,లక్ష్మణ్ గౌడ్, మల్లేష్, ధర్మారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.



**నర్వ సెప్టెంబర్ 17 (జనంసాక్షి):**
నర్వ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు అజిత్ రెడ్డి అధ్యక్షతన ప్రధాని నరేంద్రుడి 75వ జన్మదిన వేడుకలు బీజేపీ నాయకులు కార్యకర్తలు కనుల విందుగా కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా జరుపుకు న్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి మోదీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. జిల్లా నాయకులు కుర్వ సత్యం,జిల్లా ఉద్యక్షులు వావిళ్ళ రవీందర్ రెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీటీసీ నీరజ్ మాజీ సర్పంచ్ ఉండేకోడ్ జగన్నాథం, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, సంధ్య ఆంజనేయులు మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రామ్ కోశాధికారి నాగన్నగారి యాదవ రెడ్డి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి రాంపురం నరసింహ,ఆర్మీ హన్మంతు నాయకులు పాల్గొన్నారు.

యూరప్ నుంచి ప్రధానికి శుభాకాంక్షలు
- బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి శంకరోళ్ల రవికుమార్

**మాగనూర్ సెప్టెంబర్17:.(జనం సాక్షి):** యూరోప్ అమ్మర్డం నుండి ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ఓబీసీ మోర్చ అధికార ప్రతినిధి శంకరోళ్ళ రవికుమార్ జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. దేశ సేవలో ప్రధాని నరేంద్రమోడీ కొనసాగాలని అందుకు ప్రజలు పూర్తిగా అండగా నిలవాలని కోరారు.





అమరచింతలో ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**అమరచింత, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 జన్మదిన వేడుకలను పురస్కరించుకొని అమరచింత బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు నారాయణపేట బ్లడ్ బ్యాంకు సొసైటీ వారు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య ఆహ్వానితులుగా బీజేపీ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని 75వ జన్మదిన వేడుకల్లో పాల్గొని 76 మంది బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంగ లావణ్య వారి బృందానికి అభినందనలు తెలుపుతున్నానని వారన్నారు.బిజెపి భూపాల్ అశోక్ నాయకులు మెరువ రాజు మరాఠీ అశోక్ కామ భాస్కర్ వెంకటేశ్వర్లు దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి వినోద్ అజిత్ భీమ్ సేన్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేటలో ప్రధాని జన్మదిన వేడుకలు





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి బిజెపి కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామా జీ మాట్లాడారు. దేశానికి నరేంద్ర మోడీ ప్రధాని కావడం దేశ ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లా అధ్యక్షులు సత్య యాద వ్ ,రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ నందు నామాజీ రఘువీర్ యాదవ్ ,సిద్ది వెంకట్ రాములు, కృష్ణ,శ్యామ్ సుందర్ గౌడ్, మిర్చి వెంకటయ్య, గోపాల్ యాదవ్, రమేష్ విజయ్ నవలే శ్రీనివాస కమలాపూర్ వడ్డే దత్తు నక్క సత్యనారాయణ, వై.నారాయణరెడ్డి, జాజాపూర్ మణిశంకర్ మోహన్ డీలర్ మణి,కిరణ్, చేతన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖిల్లాలో రక్తదానం

**ఖిల్లా ఘనపురం , సెప్టెంబర్ 17 (జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో బుధవారం దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన కార్యక్రమాన్ని స్థానిక బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశాలి కల్యాణ మండపంలో మేఘా రక్త దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల ఇంచార్జ్ ముఖ్యఅతిథి సీతారాములు ,మండల అధ్యక్షులు బుచ్చిబాబు , ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్, జిల్లా కౌన్సిలర్ నెంబర్ సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శులు డి దశరథం, గోపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ సెల్ కన్వీనర్ విక్రం, ఎస్టి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, ఉపాధ్యక్షులు ఎం రాజు, శంకర్ నాయక్, భద్రయ్య, రవీంద్ర చారి, బిజెపి మండల నాయకులు, చెన్నయ్య సాగర్, కాగితాల మధు ఆంజనేయులు,బూత్ అధ్యక్షులు రాజు, విష్ణు, శేఖర్, నవీన్, ముఖేష్, పవన్, దీర్ఘాయువు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు



**మిడ్జిల్ సెప్టెంబర్ 17(జనం సాక్షి) :** ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి యువకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వచ్ఛందం గా రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మరియు వాసుదేవ్, శేఖర్ నరేష్, వెంకటరెడ్డి దామోదర్ రెడ్డి, వెంకటయ్య, బుచ్చయ్య, దేవేందర్, మల్లేష్ చక్రపాణి, రాఘవేందర్, అరవింద్, విష్ణు అంజి, నరేష్ చారి, నరేందర్ రమేష్ నాయక్, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తాం : నాగురావు నామాజీ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17(జనం సాక్షి):** రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ కార్యాలయం దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సత్య యాద వ్ ,రఘురామయ్య గౌడ్, పట్టణ అధ్యక్షులు పోషల్ వినోద్ లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్ నందు నామాజీ రఘువీర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





ప్రధాని మోడి కారణజన్ముడు
- బీజేపీ మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప

**మాగనూర్ సెప్టెంబర్ 17(జనం సాక్షి):** ప్రధాని నరేంద్రమోడీ కారణ జన్ముడని ఉమ్మడి మండల బిజెపి అధ్యక్షుడు నల్లే నర్సప్ప అన్నారు. కొత్తపల్లిలో ప్రధాని జన్మదినం సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో పూజాలు చేశారు. బీజేపీ నాయకులు ప్రధాన కార్యదర్శి కే తిమ్మప్ప,బూత్ అధ్యక్షులు బంగి అశోక్, గుడి గుడి భీమప్ప,, మండలం, ఆంజప్ప గౌడ, కాలాప్ప, సీనియర్ నాయకులు సోమప్ప గౌడ, లోకపల్లి హన్మంతు డా. క్రిష్ణయ్య, సిద్ధప్ప గౌడ,శంకర్,వెంకటేష్, చంద్రశేఖర్ గౌడ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం



**ఉర్కొండ సెప్టెంబర్ 17, (జనం సాక్షి)**
మండలంలోని మాధారం గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు బోల్గం నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు భారతదేశ ప్రధాని నరేంద్ర మోది జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రామాలయంలో నరేంద్ర మోడీ పేరిట పూజలు చేసి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం జాతీయ జెండాను ఎగరవేశారు. కార్యక్రమానికి ఓబీసీ జిల్లా అధ్యక్షులువాగులు దాస్ నిరంజన్ గౌడ్ హాజరయ్యారు. బిజెపి యువ నాయకులు తాడెంచిన్న, అరవింద్ గౌడ్. బోల్గాం దివాకర్ గౌడ్ . రాజశేఖర్. ఆనంద్ గౌడ్,తిరుపతి రెడ్డి,మహేందర్ రాజనారాయణ రెడ్డి. వెంకటేష్. శివ కుమార్. గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ యువకులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి
- ఎబివిపి వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్17 జనంసాక్షి**
విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని,ఎబివిపి వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్ సాతర్ల అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా కార్యాలయం నందు తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి వనపర్తి కన్వీనర్ అర్జున్ సాతర్ల మాట్లాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్, కార్యదర్శి కార్తీక్, బంటి, మనోహర్, భరత్, నందు, సంతోష్, రూపేష్, వెంకటేష్, అభిషేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ ఆశీస్సులతో సిరిసంపదలు కలగాలి

**- ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 17(జనం సాక్షి):** విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రజలందరికీ ఆనందం, అభివృద్ధి, సుఖ సంతోషాలు, సిరిసంపదలు కలగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. భగవాన్ శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా మహబూబ్ నగర్ నగరంలోని మోనప్పగుట్టలో గల మౌనేశ్వర స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం యాగశాలలో జరిగిన యజ్ఞం లో పాల్గొన్నారు. మౌనేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు లీడర్ రఘు, వెంకటాచారి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, ప్రశాంత్, అంజద్, ఖాజా పాషా, రాషెద్ ఖాన్, బిసి సంక్షేమ సంఘం అధికారి ఇందిర, నిర్వాహకులు రమేష్ చారి, నర్సింహాచారి, వేణుగోపాల్ చారి, గోవర్ధన్ చారి తదితరులు పాల్గొన్నారు.

**చారకొండలో ఘనంగా విశ్వకర్మ భగవాన్ జయంతి**

**- బివిశ్వకర్మ మండల సంఘం అధ్యక్షుడు నరసింహ చారి**



**చారకొండ సెప్టెంబర్ 17, జనంసాక్షి:** మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు నారోజు నరసింహ చారి విశ్వకర్మ భగవాన్ జెండాను ఎగరవేశారు. ఎస్ఐ శంషుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జగన్మోహన్, విశ్వబ్రాహ్మణ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య చారి, మండల కోశాధికారి నారోజు రవి చారి, నారోజు పార్థసారథ చారి, వడ్ల వీరబోజ చారి, బ్రహ్మం చారి, నారోజు వినోద్ చారి, యాదగిరి చారి, రాఘవాచారి, పుల్లా చారి, భీష్మ చారి, నాయకులు కేశ మౌని శంకర్ గౌడ్, గజ్జ కొండలయ్య గౌడ్, గుండె కొండలయ్య గౌడ్ , సిరసనగండ్ల మాజీ ఎంపీటీసీ నరసింహారెడ్డి, గోరేటి శివ, చింతపల్లి సత్యం గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా విశ్వకర్మ జయంతి**

**గట్టు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** విశ్వకర్మ జయంతి సందర్భంగా గట్టులోని కాళికాదేవి ఆలయంలో జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. విశ్వకర్మ సోదరులు పాల్గొన్నారు.



**విశ్వకర్మలు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 17 జనంసాక్షి :** విశ్వ బ్రాహ్మణులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ అన్నారు. విశ్వకర్మ జయంతిని పురస్కరి ంచుకొని వనపర్తి పట్టణంలోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిం చిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతర దేవాలయ కమిటీ, స్వర్ణకార సంఘం,బులియన్ మర్చంట్ ప్రతినిధులు ఎస్పీని ఘనంగా సన్మానించారు. డా.పోతేదారు యాదాచారి, దర్శనోజు సత్యనారాయణ, వేణు,మాజీ కౌన్సిలర్, బ్రహ్మం ,బైరోజు చంద్ర శేఖర్, డా. శ్యాంసుందర్, కొండోజు గోపినాథ్, నారాయణదాసు గోవర్ధనాచారి, చెన్నయ్య ఆచారి, వీరాచారి,కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

**భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడు**

**- శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్17 జనంసాక్షి**

భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**ఘనంగా విశ్వకర్మ జయంతి**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** నాగర్ కర్నూల్‌లోని స్థానిక బ్రహ్మంగారి దేవాలయం నందు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి సందర్భంగా ఉదయం ప్రాతకాల పూజ, అభిషేకం, నవగ్రహ పూజ, విరాట్ విశ్వకర్మ భగవాన్ గాయత్రి మహా యజ్ఞం అనంతరం శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహ ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కేరళ వాయిద్య బృందము మహిళల కోలాటలతో భజన లతో వైభవంగా పట్టణ పురవీధుల గుండా శోభాయమానంగా సాగింది. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవం, ఆలయ అభివృద్ధి కమిటీ, పట్టణ స్వర్ణకార కమిటీ, పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకముందు బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం నిర్వహించారు. విశ్వకర్మ జయంతిలో విశ్వకర్మబంధుమిత్రులు పాల్గొన్నారు.



**విశ్వకర్మతోనే సాంకేతిక పరిజ్ఞానం మొదలు**

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రతి శిల్పం, యంత్రం, సాంకేతిక పరిజ్ఞానం విశ్వకర్మతోనే మొదలైందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్, ఎస్.పి.యోగేష్ గౌతం, అదనపు కలెక్టర్ రెవెన్యూ కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, కుల సంఘాల సభ్యులు శ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఓ యోగానంద్, డీపీఓ సుధాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో ఎం. ఏ. రషీద్, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**అట్టహాసంగా విశ్వకర్మ జయంతి**



**పాపన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** కుల వృత్తులను నమ్ముకుని జీవనం సాగిస్తున్న విశ్వకర్మ లకు ప్రభుత్వం సహకారం అందించాలని పాపన్నపేట విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వడ్ల కుబేరుడు పేర్కొన్నారు. బుధవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో విశ్వకర్మ భగవానుడి చిత్ర పటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు అనంతరం జెండా ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విశ్వకర్మల కార్పొరేషన్ సాధన కోసం ప్రభుత్వంతో పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ నినాదాలతో సందడి నెలకొంది. సంఘం నాయకులు, సభ్యులు కమ్మరి సాయిలు, లక్ష్మణ్,వెంకటేశం, శివకుమార్,నాగరాజు, అశోక్,రఘు,శ్రీను, జయరాం, సిద్దిరాములు, దత్తు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా విశ్వకర్మ జయంతి**

**జనం సాక్షి /కొల్చారం**

కొల్చారం మండల కేంద్రంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు వడ్ల ప్రభాకర్ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ





చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు కమ్మరి దశరథ్, వడ్ల నర్సింలు పాల్గొన్నారు.









**బీజేవైఎం ఆధ్వర్యంలో**

**కల్వకుర్తి సెప్టెంబర్ 17(జనం సాక్షి) :** సెప్టెంబర్ 17 ఒకేరోజు పలు కార్యక్రమాలు రావడంతో బిజెపి నాయకుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా కల్వకుర్తి బీజేవైఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యురాలు రమ్య సౌజన్య హాజరై ప్రారంభించారు. రక్తదానం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీ దేవ్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. శ్రీ విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ,జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్,సీనియర్ నాయకులు బండేల రామచంద్రారెడ్డి,సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరేడ్ల శేఖర్ రెడ్డి,పాలకూర రవి గౌడ్, అంజన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పీఎం మోడీ జన్మదిన వేడుకలు



**జోగిపేట సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అందోలు నియోజవర్గంలోని జోగిపేట మున్సిపాలిటీ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిం చారు అందోలు మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని సేవ పక్వాడ్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి కార్యాలయంలో చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొనడం జరిగింది.మరియు హనుమాన్ చౌరస్తాలో నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మిఠాయిలు పంచుతూ టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. కో కన్వీనర్ మహేష్కర్ సుమన్ మాజీ స్టేట్ కౌన్సిలింగ్ సభ్యులు రత్నపురి జగన్నాథం జిల్లా నాయకులు రవీంద్ర నాయక్ భూమయ్య , శివశంకర్ , మండల అధ్యక్షులు చౌటకూర్ అధ్యక్షులు ప్రవీణ్, అల్లాదుర్గ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, మునిపల్లి అధ్యక్షులు నాగిశెట్టి, పుల్కల్ అధ్యక్షులు నవీన్, అందోలు మండల నాయకులు వాణి, రమేష్, గడ్డమీద రాజు, పాపయ్య, ప్రభాకర్, నందు, పాండు ,సందీప్ గౌడ్ , శంకర్, మహమ్మద్ ఖలీల్ శంకర్ గౌడ్, యాదగిరి, శ్రీకాంత్ , ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు**
**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ధారా సింగ్**

**చిన్నంబావి సెప్టెంబర్ 17 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం నందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించి భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను చిన్నంబావి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.ధారసింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధారా సింగ్ మాట్లాడారు. నాగర్ కర్నూల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, కావలి గోపాల్ నాయుడు, మేకల చెన్నయ్య ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ నంది శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, తగరం నరసింహ, డి ఎన్ రాము, హరికాంత్, వెంకట స్వామి, తగరం నాగరాజ్, తగరం వకీల్ బాలకృష్ణయ్య, సాయి ప్రణీత్ గౌడ్, తదితరులు పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం**



**మక్తల్, సెప్టెంబర్ 17 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని





మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ జెండాను బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ఆవిష్కరించారు. మోడీ జన్మదిన సందర్భంగా పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. రక్తదాన శిబిరన్ని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కర్ని స్వామి, కల్లూరి నాగప్ప, దేవరింటి నరసింహారెడ్డి బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సుకన్య శేఖర్ పాల్గొన్నారు.

**కరస్గుత్తి ఆసుపత్రిలో అన్నదానం, పండ్ల పంపిణీ**



**నాగలిగిద్ద సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
నాగలిగిద్ద మండలంలోని కరాసగుత్తి 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకులు అరుణ్ రాజశేఖర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి దసరా వరకు 15 రోజులు జన్మదిన సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాగలిగిద్ద మండల కేంద్రంలో బీజేవైఎం అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో అన్నదానం,ఆసుపత్రిలో రోగులకు మండల అధ్యక్షులు రాజశేఖర్ నాగపురి,నాగ్శెట్టి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేశారు. ఈ 15 రోజులపాటు మోడీ జన్మదిన సంబరాలు నిర్వహించుకోవాలని నాయకులు తెలిపారు. గద్దే కాశీనాథ్,ప్రకాష్,నాగిశెట్టి, అనిల్ పాల్గొన్నారు.

**ఘనంగా తెలంగాణ విమోచన సంబరాలు**



**శివ్వంపేట సెప్టెంబర్ 17 జనంసాక్షి:**
తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కమలాద్రి మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, కో ఆపరేటివ్ బ్యాంకు ముందు పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ కార్యదర్శి రమాదేవి, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఎంఆర్సీ ముందు ఎంఈఓ బుచ్చానాయక్, ప్రభుత్వ కళాశాల ముందు ప్రిన్సిపాల్ శైలజ జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. పశు వైద్యశాల ముందు వెటర్నరీ డాక్టర్ సంధ్యారాణి, పిహెచ్సి ముందు డాక్టర్ సాయి సౌమ్య, వ్యవసాయ కార్యాలయం ముందు ఎవో లావణ్య లు జాతీయ జెండాలు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సీఈఓ మధు యాదవ్, మండల గిర్దవర్ కిషన్, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వామి పాల్గొన్నారు.

**తెర్పోల్ పాఠశాలలో పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం**



**కొండాపూర్ సెప్టెంబర్:17 (జనం సాక్షి)**
నరేంద్ర మోదీ, జన్మదినం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కార్యాల యంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. కొండాపూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. మండల పరిధిలో గల తెర్పోల్ గ్రామంలో మోదీ జన్మ దినం సందర్భంగా స్కూల్‌లో పండ్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అప్రాది యెల్లయ్య, సీనియర్ నాయకులు మల్లేశం, సాయి,రాజేందర్ రెడ్డి ,శివ,విష్ణు, వెంకట్ రెడ్డి, వెంకటేశం, మహేష్, మధు, రమేష్, ప్రశాంత్,మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

**మండలంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**



**మిడ్జిల్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి, ప్రజా పాలన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహీల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, ఎస్ ఐ శివనాగేశ్వర్ నాయుడు. మండల వైద్యా అధికారి శివకాంత్, వ్యవసాయ అధికారి సిద్ధార్థ, పశు వైద్య అధికారి శివరాజ్ ప్రజా ప్రతినిధులు,అధికారులు తదతరులు పాల్గొన్నారు.

**తహసిల్దార్ కార్యాలయంలోప్రజాపాలన దినోత్సవం**




**మల్దకల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలోసెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మల్దకల్ తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని తాసిల్దార్ ఝాన్సీ రాణి ఆవిష్కరణ చేశారు. సీనియర్ అసిస్టెంట్ కరీం,ఎమ్మార్ఐ మధు, ఆర్ఐమహేందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



**శ్రీరంగాపూర్ మండలంలో**

**శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలను సెప్టెంబర్ 17తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై రామకృష్ణ, తాసిల్దార్ కార్యాలయంలో రాజు, ఎంపీడీవో కార్యాలయంలో రవి నారాయణ, పిఎసిఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు జగన్నాథ నాయుడు,అంబేద్కర్ చౌరస్తాలో గాంధీ విగ్రహం దగ్గర మరియుఅన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ అధికారుల జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కంబాలాపూర్, తాటిపాముల,సేరిపల్లి,, నాగరల, శ్రీరంగాపూర్,నాగసానిపల్లి, వెంకటాపూర్, జానంపేట, గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు జండా ఆవిష్కరణ చేశారు.

**రేగోడ్ పోలీస్ స్టేషన్లో ప్రజా పాలన దినోత్సవం**



**రేగోడ్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా రేగోడు పోలీస్ స్టేషన్ ఆవరణలో రేగోడ్ ఎస్ఐ పోచయ్య పోలీసు సిబ్బందితో కలిసి బుధవారం నాడు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సమాజ హిత కార్యక్రమాలు నిర్వహించాలి**
**- భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**
**- మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**అమీన్పూర్ సెప్టెంబర్ 17,(జనం సాక్షి) :** యువత సమాజ హిత కార్యక్రమాలలో నిర్వహించాలని భాజపా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడా లో తెలంగాణ విమోచన దినం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత సమాజానికి ఉపయోగపడే పనులను ఎంచుకొని నిర్వహించాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు చేస్తున్న కార్యక్రమాలను ఆమె అభినందించారు. భాజపా నాయకులు పాల్గొన్నారు.



## గట్టు మండల విద్యార్థులకు రాష్ట్రస్థాయి ర్యాంకులు




**గట్టు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన శ్రీమతి శంకరమ్మ శ్రీ భీమన్న గార్ల కుమారుడు హయత్ నగర్ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన వెంకటేష్ సీపీగెట్ లో ఆర్కియాలజీ లో మొదటి ర్యాంక్ సాధించాడు. చరిత్ర విభాగంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన శంకరమ్మ, దాసప్ప గార్ల కుమారుడు ఎం. ఏఎల్ డి కళాశాలలో డిగ్రీ పూర్తి చేసి హనుమేష్ కి 23వ ర్యాంక్ సాధించి ఉస్మానియా యూనివర్సిటీలో అడ్మిషన్స్ సాధించడం పట్ల గ్రామస్తులు, మండలానికి చెందిన ప్రముఖులు హర్షం వ్యక్తం చేసారు.

## మేమే ఎక్కువ సారోళ్లే తక్కువ

**- ప్లకార్డులు చూపిస్తూ ధర్నా చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు**



**మానవపాడు, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
ఉండవెల్లి మండల పరిధిలో.. బొంకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించకపోవడంతో..విద్యా సంవత్సరం కోల్పోవాల్సిన దుస్థితి నెలకొన్నదని విద్యార్థులు బ్లాక్ కార్డులు చూపిస్తూ ఉపాధ్యాయులను నియమించాలంటూ బుధవారం అంతరాష్ట్ర రహదారిపై ధర్నా నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నాలుగు నెలలు గడుస్తున్న తరగతులకు ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులు నేటికీ కేటాయించడం లేదని. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు స్కూలుకు సరిపడా లేకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు రోడ్డెక్కి ధర్నా చేశారు. పాఠశాలలో 236 మంది విద్యార్థులకు కేవలం నలుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, దీంతో చదువులు సరిగా ముందుకు సాగడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి సమస్యను మండల స్థాయి అధికారుల నుంచి, జిల్లా స్థాయి అధికారుల వరకు తమ సమస్యను తెలిపిన పరిస్కారం లభించడం లేదని వాపోయారు. ఇప్పటకైనా మండల స్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికారులు స్పందించి పాఠశాల కు నూతనంగా ఉపాధ్యాయులను నియమించాలని గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సర్వీస్ సెంటర్ ప్రారంభోత్సవంలో మట్ట వెంకటయ్య గౌడ్



**వెల్దండ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** వెల్దండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కారు వాషింగ్ సెంటర్ ముఖ్య అతిథిగా మట్ట వెంకటయ్య చేతులు మీదుగా ప్రారంభం చేశారు. మండల కేంద్రానికి చెందిన శ్రీకాంత్ వినయ్‌లో నూతనంగా కార్ సర్వీసింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. కొయ్యల పుల్లయ్య, గుద్దటి కిష్టాలు, మంగళగిరి శ్రీను, రేవెల్లి రాజు, శ్రీకాంత్,మట్ట భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వశక్తితో ఎదగాలి



**– మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 17 జనంసాక్షి**
వనపర్తి జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి యజ్ఞ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు గన్నోజు మోహనా చారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా బలహీన వర్గాలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. విశ్వకర్మ సంఘం నాయకులు బై రోజు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వకర్మలను గుర్తించి విశ్వకర్మల సంక్షేమానికి నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సీఈఓ రవీందర్‌పై చైర్మన్ కక్ష సాధింపు చర్యలు

**- ఏఐసీసీ నాయకులు తిరుమలేష్ నాయుడు**



**వనపర్తి బ్యూరో, సెప్టెంబర్ 17 జనంసాక్షి**
వనపర్తి పరిధిలోని నాగవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సీఈవో కె.రవీందర్ పై చైర్మన్ మధుసూదన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని అఖిలభారత కాంగ్రెస్ కమిటీ నాయకుడు, ఆల్ ఇండియా వాల్మీకి సంఘం అధ్యక్షుడు తిరుమలేష్ నాయుడు ఆరోపించారు. బుధవారం నాగవరం పిఏసిఎస్ సీఈవో కె. రవీందర్‌తో కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగవరం సొసైటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సీఈఓ రవీందర్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఎస్పీకి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాగవరం సీఈఓ రవీందర్ పై చైర్మన్ మధుసూదన్ వేధింపుల గురించి ఎస్పీకి వివరించారు. ఈ సందర్భంగా తిరుమలేష్ నాయుడు మాట్లాడుతూ నాగవరం పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలను దిక్కరించి సీఈవోగా రవీందర్‌కు బాధ్యతలు అప్పగించకుండా మానసికంగా, వ్యక్తిగతంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఎస్పీని కలిసిన వారిలో పిఏసిఎస్ డైరెక్టర్ పి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేష్, హమాలి సంఘం అధ్యక్షుడు మన్యం, తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు విజయ్ యాదవ్, ఎంకే రామస్వామి ఉన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

**ముగ్గురికి స్వల్ప గాయాలు మల్దకల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా బింగిదొడ్డి తాటికుంట గ్రామాల మధ్య బుధవారము జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథన ప్రకారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిలపల్లి గ్రామానికి చెందిన కారు డ్రైవర్ సత్యనారాయణ నడుపుతుండగా మంత్రాలయం పుణ్యక్షేత్రం దైవదర్శనం చేసుకుని వస్తుండగా మల్దకల్ మండ లం తాటికుంట స్టేజి సమీపంలో కారు బైకు ఎదురు ఎదురుగా ఢీకొన్నాయి. కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా,మద్దెలబండ గ్రామానికి చెందిన బైకు యజమాని సత్యన్నకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి మల్దకల్ పోలీ సులు చేరుకొని గాయపడిన వారిని అంబులెన్సులో గద్వాల ఏరియాఆస్పత్రికి తరలించారు.

## నాణ్యమైన విత్తనోత్పత్తి సాధించాలి



**– వ్యవసాయ శాస్త్రవేత్త డా. జె. డి. సరిత**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** ప్రతి రైతుకు నాణ్యమైన విత్తనం అందించాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలయం సమిష్టిగా ప్రారంభించిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు గత జూన్ నెల తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ధన్వాడ మండలంలోని రైతులకు వరి, కంది, పచ్చజొన్న రకాలని అందించారు. అందులో భాగంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. జె. డి. సరిత బుధవారం ధన్వాడ మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరివేక్షించారు. నాణ్యమైన విత్తనం ద్వారానే అధిక దిగుబడులను సాధించవచ్చునని, పంట ఖర్చు తగ్గించుకోవచ్చు అని తెలిపారు. విత్తనోత్పత్తిలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ధన్వాడ మండలంలోని కంసానిపల్లి, పాత తండా, మందిపల్లి తదితర గ్రామాలను సందర్శించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ధన్వాడ ఏఓ నవీన్ కుమార్, ఏఈఓ సైమన్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి



**– జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్**

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 17(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లోని బ్లడ్ బ్యాంక్ నందు నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం ను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఉషా రాణి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి కుమార్ నాయక్మా మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి ఒక రక్తదాత ముందుకు వస్తే, మన జిల్లా మాత్రమే కాదు, రాష్ట్రం మొత్తంలో రక్త సమస్య ఉండదు అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి.ఎమ్.హెచ్.ఓ డా. వెంకట్ దాస్, ఎన్.హెచ్.ఎమ్. డీపీఓ రేనయ్య, డిప్యూటీ డెమో గోపాల చారి, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షణాధికారులు డా. ప్రశాంత్, డా. శ్రీకాంత్, బ్లడ్ బ్యాంక్ వైద్య అధికారి, రెడ్ క్రాస్ సభ్యులు కృష్ణ రావు, శ్రీనివాసులు, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సహచర విద్యార్థుల పట్ల దయార్థ్ర హృదయంతో మెలగాలి

- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



వనపర్తి బ్యూరో సెప్టెంబర్17 జనంసాక్షి
సహచర విద్యార్థుల పట్ల దయార్థ్ర హృదయంతో మెలగాలని విద్యార్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు, చైల్డ్ చాప్టర్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ వారితో కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాయా మర్మం ఏమీలేని విద్యార్థులు భూమిపై వెలసిన పుణ్యమూర్తులని, తోటి వారి పట్ల దయగుణంతో సహాయ సహకారాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ చాప్టర్ అసోసియేషన్ వ్యవస్థాపకులు షేక్ జాకీర్ హుస్సేన్,ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉమాదేవి, ఉపాధ్యాయులు,శ్రీదేవి, పార్వతి, పద్మ, ప్రభుత్వ బాలుర పాఠశాల ఉపాధ్యాయులు, కంటే నిరంజనయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య, సీనయ్య, శ్రీనివాసులు శెట్టి, రాజశేఖర్, జగదీష్ గౌడ్, శ్రీకాంత్, విద్యార్థినీ విద్యార్థులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నా యక్ ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల లక్ష్యాన్ని వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచి నెలలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బుధవారం సింగారం చౌరస్తాలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని ఎప్పటికప్పుడు పంపాలన్నారు. అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్ట్ అందించాలన్నారు. టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి గురించి మండలాల వారీగా వివరాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ పిడి శంకర్ డి ఎల్ పి ఓ సుధాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.





# అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఉండాలని ఆమె వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధి కారులతో జిల్లా ఆసుపత్రి/ మెడికల్ కళాశాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి/కళాశాలలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. సిటీ స్కాన్ పనితీరుపై అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ హాస్టల్, మెడికల్ కాలేజీ హాస్టల్ అద్దె, తదితర వాటి పనులపై దృష్టి సారించాలన్నారు. టీ హబ్ ప్రారంభించాలని ఆదేశించారు. ఆస్పత్రి లోని అన్ని విభాగాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ డాక్టర్ మల్లికార్జున్, వైద్య నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాలచందం



మల్దకల్ సెప్టెంబర్ 17 (జనంసాక్షి)
జోగులాంబ గద్వాల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ గద్వాల్ టౌన్ అధ్యక్షుడిగా టి. బాలచందర్ (బాలు)ను బుధవారము ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.బాలచందర్ 20 ఏళ్లుగా ఫోటోగ్రఫీ రంగంలో అనుభవం సంపాదించి,ఫోటోగ్రాఫర్స్ ఐకమత్యం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తున్నారు.అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఫోటోగ్రాఫర్స్ సంక్షేమం,రేట్ల సమీకరణ,యువ ఫోటోగ్రాఫర్స్ కు మార్గదర్శకం కల్పించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఫోటోగ్రాఫర్స్ సంఘ సభ్యులు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు, యువత ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# మహిళ ఆరోగ్యమే కుటుంబ, సమాజ ఆరోగ్యం

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):
మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, ఆ తర్వాత సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుందని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి అభిప్రాయపడ్డారు. బుధవారం నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి లో జాతీయ కార్యక్రమమైన "స్వస్థ్ నారి శశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా నారాయణపేట శాసనసభ్యురాలు డాక్టర్ పర్ణికా రెడ్డి , స్థానిక సంస్థల జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్ హాజరై ఉచిత "మెగా హెల్త్ క్యాంప్" ను ప్రారంభించారు. ఈ మెగా హెల్త్ క్యాంపు లో మహిళలు మరియు చిన్న పిల్లలను ఎక్కువ భాగస్వామ్యం చేయాలని ఒక మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఒక కుటుంబం శక్తివంతంగా ఉంటుంది అనే ప్రధాన లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని శాసనసభ్యురాలు డాక్టర్. పర్ణిక రెడ్డి,అదనపు జిల్లా కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. జయచంద్ర మోహన్ తమ ప్రసంగంలో తెలిపారు. ఈ క్యాంపులో స్పెషలైజేషన్ డాక్టర్లను ప్రతి మండల కేంద్రాలలో, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో ప్రతిరోజు (17.09.2025 నుండి 02.10.2025 వరకు) 12 రోజుల వరకు వివిధ కేంద్రాలలో క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని అత్యధిక సంఖ్యలో మహిళలు,పిల్లలు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. కే. జయచంద్ర మోహన్, మెడికల్ కాలేజీ విద్యార్థులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

- మండల విద్యాధికారి శంకర్ నాయక్

ఊర్కొండ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)
మండలంలోని ఉర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం నిర్వహించారు. కార్య క్రమానికి మండల విద్యాధికారి శంకర్ నాయక్ హాజరయ్యారు. క్రీడా పోటీల సన్నద్ధతపై పీడీ, పీఈటీలతో సమావేశం నిర్వహించారు. ఈ క్రీడా ఎంపికలో అండర్-14, అండర్-17 విభాగాలలో బాల బాలికలకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ అథ్లెటిక్స్ పోటీలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా ఎంఈఓ శంకర్ నాయక్ మాట్లా డుతూ పోటీలు ఎలాంటి పక్షపాతం లేకుండా పకడ్బందీగా నిర్వహించాల్సిందిగా సూచించారు. అలాగే, ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, పిడి, పిఈటిలు, మండల అధికారులు , ప్రధాన ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వం ఆర్థిక పరిహారం

**చిలప్ చేడ్,17సెప్టెంబర్ జనంసాక్షి :**
రైతు ఆత్మహత్యకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చిలప్ చేడ్ మండలంలో 2019 సంవత్సరంలో సోమక్కపేట గ్రామానికి చెందిన రైతు శేరి దుర్గయ్య ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. కుటుంబ సభ్యులు రైతు శేరి దుర్గయ్య ఆత్మహత్య నిమిత్తం ప్రభుత్వానికి అప్పుల బాధతో మృతి చెందిన రైతు దుర్గయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని 2019 సంవత్సరంలో ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసుకోగా ప్రస్తుతం ప్రభుత్వం నుండి రైతు శేరి దుర్గయ్య కుటుంబానికి ప్రభుత్వం తరపున 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం రైతు కుటుంబ సభ్యులకు విడుదల చేయడం జరిగింది దుర్గయ్య కుటుంబ 1 లక్ష అప్పుల వివరాలను ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా నేరుగా ఒవెన్యూ డివిజన్ అధికారులు అప్పులు ఇచ్చినటువంటి 6 మంది లబ్ధిదారులను గుర్తించి నేరుగా వారి పేర్ల మీద చెక్కులను విడుదల చసి స్థానిక తహసిల్దార్ సహదేవ్ కు అందజేయగా తాసిల్దార్ కార్యాలయంలో 6 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తాసిల్దార్ అన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**జనం సాక్షి /కొల్చారం :** ప్రతి వ్యక్తి తన ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొల్చారం తహశీల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు. కొల్చారం తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎంతోమంది త్యాగ ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

## దసరా పండుగ వేళ "జరభద్రం"

**అమీన్పూర్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
దసరా పండుగకు సొంత ఊర్లకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని అమీన్పూర్ ఇన్స్పెక్టర్ నరేష్ సూచించారు. బుధవారం ప్రచార ఆటోను ప్రారంభిస్తూ ఆయన విలేకరులతో మాట్లాడారు. పండుగ వేళ సొంత ఊర్లకు వెళ్లేవారు వారి అడ్రస్ ఫోన్ నెంబర్ను పోలీస్ స్టేషన్లో ఇవ్వాలన్నారు. ఇంటి లో విలువైన వస్తువులు, తాళం చెవిలను ఉంచకుండా జాగ్రత్తతో వెంట తీసుకువెళ్లాలన్నారు. ఇంట్లో ఎవరైనా ఉండేలా చూసుకోవాలన్నారు. ఇంటి వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే పండుగల వేళ ఆఫర్ లంటూ సైబర్ నేరగాళ్లు చేసే మెసేజ్లు కాల్స్ కు స్పందించకూడదన్నారు. పోలీసులమంటూ వాట్సాప్ వీడియో కాల్స్ వస్తే స్పందించకూడదన్నారు.




## భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**– రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**
భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూములపై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. సాదా బైనామా కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్‌లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామా రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని



108

నివేదించారు. తదనుగుణంగా అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలియజేసారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం తక్కువ ధరకే ఇసుక పంపిణీ

**- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**



**నర్సాపూర్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి) :** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ను తోపాటు వైకుంఠధామాలను బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశి ంచి ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసు కను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన మాడల్ ఇందిరమ్మ ఇల్లును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి, ఆర్డిఓ మహిపాల్ రెడ్డి,తాసిల్దార్ శ్రీనివాస్, టిఏస్ఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాదులకు రక్షణ చట్టం పొందే వరకు దీక్ష

**- బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**



న్యాయవాదులకు రక్షణ చట్టం పొందే వరకు దీక్ష విరమించేది లేదని భార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం డిమాండ్ చేస్తూ సంగారెడ్డి భార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష శిబిరం స్థానిక కోర్టు ఎదురుగా బుధవారం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు న్యాయవాదులు ర్యాలీగా వెళ్లి స్థానిక జిల్లా పరిషత్‌లో గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.సాయంత్రం 6 గంటలకు స్థానిక సిఐ గారి నేతృత్వం లో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి గారి అరెస్టు చేసి దీక్షను భగ్నం చేశారు.



## బతుకమ్మ పండుగ వరకు చెరువుల అభివృద్ధి

**- టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల ,టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
బతుకమ్మ పండుగ వరకు కంది, సంగారెడ్డి, పోతిరెడ్డిపల్లి చెరువులను అభివృద్ధి చేయాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మల, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. బుధవారం సంగారెడ్డి సమీపంలో ఉన్న చెరువులను జగ్గారెడ్డి దంపతులు స్కూటీ పై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న బతుకమ్మ పండుగ నాటికి అన్ని చెరువులను అభివృద్ధి చేసే విధంగా అధికారులు కార్యచరణ చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చెరువుల అభివృద్ధికి తగిన నిధులు తీసుకొస్తానని అన్నారు.నెక్లెస్ రోడ్ గా సుందరీక రణగా తీర్చిదిద్దేందుకు చెరువులను రోడ్లు వివిధ సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. కార్యక్రమంలో తులసి రామ్, జైపాల్ రెడ్డి, దయాకర్, రెడ్డి, సతీష్ రెడ్డి, పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన

**అల్లాదుర్గం సెప్టెంబర్ 17(జనంసాక్షి)** విలువైన సమయాన్ని వృథాచేయకుండ విద్యార్థులు బాగా చదువుకోవాలని ఎస్సై శంకర్ అన్నారు. మాదక ద్రవ్యాలను వాడడం వల్ల జరిగే అనర్థాలపై బుధవారం మండల కేంద్రమైన అల్లా దుర్గంలోని జూనియర్ కళాశాలలో స్థానిక ఎస్సై శంకర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థి దశ నుండి డ్రగ్స్ పై నియంత్రణ ఉండాలన్నారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల జరిగే అనర్థాలు తెలుసుకొని, వీటిని పారద్రోలేందుకు తన వంతు కృషి చేయాలన్నారు. ఏ ఎస్సై గాలయ్య ,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.






## నిజామాబాద్‌కు 24 మంది ..

**- అట్టహసంగా క్రీడాకారుల ఎంపిక పోటీ**



**పాపన్నపేట, సెప్టెంబర్ 17 (జనంసాక్షి) :**
పాపన్నపేట జడ్పీ క్రీడా మైదానం లో మెదక్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు బుధవారం ఎంపికలు నిర్వహించారు. పాపన్నపేట కాంప్లెక్స్ హెచ్ఎం. మహేశ్వర్ ప్రారంభించారు. ఈఎంపిక పోటీలకు జిల్లా నలుమూలల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈపోటీల నుండి 12 మంది బాలికలు,12 బాలురను మందిని ఎంపిక చేశారు. వీరు ఈ నెల 25 నుండి నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈపోటీలను కబడ్డీ అసోషియేషన్ కార్యదర్శి రమేష్ ,ఉపాధ్యక్షుడు కుమార్,జాయింట్ సెక్రెటరీ శ్రీకాంత్,రాజాగౌడ్,శశికుమార్ రవి,కోశాధికారి పి.రవి నిర్వహించారు. ఈసందర్భంగా వ్యాయా మ ఉపాధ్యాయులు మధు,ఆంజనేయులు, శ్రీను, రేణుక,లాజర్,గీత,మీనా తదితరులు ఉన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా ప్రజా పాలన

**- జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి**



**మెదక్, సెప్టెంబర్ 17 (జనం సాక్షి):**
ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేలా ప్రజాపాలన అందిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి జి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరెట్ లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి ముఖ్య అతిధిగా విచ్చేయగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, పూలబొకే ను అందించి ఘన స్వాగతం పలికిన అనంతరం పోలీస్ అధికారుల నుండి ముఖ్య అతిధి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరిం చిన పిమ్మట ముఖ్య అతిథితో పాటు మెదక్ నియో జకవర్గం శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, ఆర్డివో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇతర జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి అమర వీరుల స్తూపనికి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి జిల్లాలోని వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి గురించి సందేశం ద్వారా వివరించారు.

**ఘనంగా తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు**



**తూప్రాన్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రజా పరిపాలన దినోత్సవ వేడుకలు తూప్రాన్ మనోహర బాద్ మండలాలలో ఘనంగా జరిగాయి ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ జై చంద్ర రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో చంద్రశేఖర్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పిఎస్ఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ అమర్ సింగ్ నాయక్ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతాప విష్కరణ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో చీరలను పంపిణీచేశారు. తెలంగాణా ప్రజాపాలన దినోత్సవము సందర్భంగా తూప్రాన్ మునిసిపల్ కార్యాలయము నందు కమిషనర్ గణేష్ రెడ్డి పథకావిష్కరణ చేశారు. 1వ వార్డులో (స్వచ్ఛతోత్సావ్)స్వచ్ఛత హి సేవ 2025 ప్రోగ్రాములో భాగంగా శ్రమదానం నిర్వహించారు. బాలికల పాటశాలలో (స్వచ్ఛతోత్సావ్)స్వచ్ఛత హి సేవ 2025 ప్రోగ్రాములో భాగంగా విద్యార్థినులచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.





**వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి**
**- సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ లు వక్రీకరిస్తున్నాయని, సాయిధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బిజెపిలకు సంబంధం ఏంటని, విమోచనం పేరిట చరిత్రను మోసం చేయడం సరికాదనీ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. బుధవారం సంగారెడ్డిలో వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఐబి నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రాఘవులు హాజరైనారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడారు. రాష్ట్ర నాయకులు మల్లిఖార్జున్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు పాల్గొన్నారు.

**తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే తెలంగాణకు విముక్తి.**



**బెజ్జంకి,సెప్టెంబర్ 18,(జనం సాక్షి):** వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాలవేసి,అమరవీరులకు నివాళు లు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడారు. సిపిఎం నాయకులు సంఘ ఎల్లయ్య,భోమ్మిడి సాయికృష్ణ,బండి చంద్రయ్య, బొనగిరి లింగం,కుంట సత్తయ్య,రఫీ,గాజ రాజు,చంద్రయ్య, నర్సింగం,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

**చేర్యాల మండల వ్యాప్తంగా ఘనంగా ప్రజా పాలన దినోత్సవం**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 17 :** తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని చేర్యాల మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ దిలీప్ నాయక్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో చిలుముల శ్రీనివాస్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగేందర్, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఎస్ఆర్ఓ మనోహర్, పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రధానోపాధ్యాయులు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలయాల ముందు అధ్యక్షులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించారు.

**దేశానికే ఆదర్శం ప్రజా పాలన : ఎమ్మెల్యే చిట్టెం**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** రాష్ట్రంలోని ప్రజా పాలన దేశానికే ఆదర్శం అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు.ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ కార్యా లయాల్లో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం.పర్ణిక రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయకుమార్,మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మాజీ



మార్కెట్ కమిటీ చైర్మన్ లు బండి వేణుగోపాల్, సుధాకర్, సీనియర్ నాయకులు గందే చంద్రకాంత్, మనోహర్ గౌడ్,వకీల్ సంతోష్,కోట్ల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మహేష్,బోయ శరణప్ప,పోషల్ రాజేష్ బోయ రమేష్,వెంకు గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి,పట్టణ మహిళా అధ్యక్షురాలు శారదా శివకుమార్, పల్ల అనిల్, యూసుఫ్ తాజ్, కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

**సిపిఎం జిల్లా కార్యాలయంలో**




**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 17 (జనం సాక్షి)**
వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులు అని సిపిఎం ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి కిల్లె గోపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో "తెలంగాణ విలీనం వాస్తవాలు వక్రీకరణలు" అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికుర రెహమాన్,నాయకులు స్వామి, బాలకృష్ణ, గగారిన్, మల్లేష్,రఘు చింతరేవుల,రామకృష్ణ,బీమేష్, తిమ్మప్ప, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు**
**- ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ధారా సింగ్**

**చిన్నంబావి సెప్టెంబర్ 17 జనం సాక్షి**
చిన్నంబావి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయం నందు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించి భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలను చిన్నంబావి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అధ్యక్షతన కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు బి.ధారసింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ధారా సింగ్ మాట్లాడారు. నాగర్ కర్నూల్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు చిన్న మల్లయ్య, కావలి గోపాల్ నాయుడు, మేకల చెన్నయ్య ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ నంది శేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, తగరం నరసింహ, డి ఎన్ రాము, హరికాంత్, వెంకటస్వామి, తగరం నాగరాజ్, తగరం వకీల్ బాలకృష్ణయ్య, సాయి ప్రణీత్ గౌడ్, తదితరులు











పాల్గొని తెలంగాణ విమోచన దినోత్సవం, నరేంద్ర మోడీ జన్మదిన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

**తెర్పోల్ పాఠశాలలో పండ్ల పంపిణీ, రక్తదాన శిబిరం**

**కొండాపూర్ సెప్టెంబర్:17 (జనం సాక్షి) :** భారత దేశన్ని విశ్వ గురువుగా నిలబెడుతున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జన్మదినం పురస్కరిం చుకొని సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. మండల పరిధిలో గల తెర్పోల్ గ్రామంలో మోదీ జన్మదినం సందర్భంగా స్కూల్ లో పండ్లు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అమ్రాది యెల్లయ్య, సీనియర్ నాయకులు మల్లేశం, సాయి, రాజేందర్ రెడ్డి ,శివ,విష్ణు,వెంకట్ రెడ్డి, వెంకటేశం, మహేష్, మధు,రమేష్,ప్రశాంత్,మహేష్ గౌడ్ పాల్గొన్నారు.

